క్లుప్తంగా

ఎఫ్‌సీఐ సిబ్బందికి వైద్యపరీక్షలు



సిబ్బందికి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ : భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) సిబ్బందికి జిల్లా కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కార్డియాలజీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డివిజనల్ మేనేజర్ సువీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యోగులు ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ వహించాలన్నారు. సంస్థ సిబ్బందికి ఉచితంగా పరీక్షలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యశోద ఆస్పత్రి వైద్యులు డా.గురురాజ్ ప్రమోద్, ఆసుపత్రి మేనేజర్ వినయ్, సిబ్బంది కేఎస్‌కె.ప్రసాద్, కెకె షా, బిల్లా శ్రీనివాసరావు, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

పౌల్ట్రీఫామ్‌ల సందర్శన



కోళ్లను పరిశీలిస్తున్న వెటర్నరీ డాక్టర్ సందీప్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంతో మండల వెటర్నరీ సిబ్బంది బుధవారం పలు పౌల్ట్రీఫామ్‌లను సందర్శించారు. మండలంలోని అప్పాజీపేట, బంటుగూడెం, అన్నెపర్తి గ్రామాల్లోని పౌల్ట్రీ ఫామ్‌లను మండల వెటర్నరీ అధికారి డాక్టర్ సందీప్‌రెడ్డి సందర్శించి కోళ్లకు బర్డ్ ఫ్లూ లక్షణాలను పరిశీలించారు. అనంతరం రైతులకు సూచనలు చేశారు. వ్యాధి రాకుండా పరిసర ప్రాంతాలను శానిటేషన్ చేసుకోవాలన్నారు. ఫార్మలిన్ పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట సిబ్బంది వినోద్, రైతులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వీసీకి వినతి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఎంజీయూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. హాస్టల్‌లో, కాలేజీలో విద్యార్థులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతిచౌహాన్, యూనివర్సిటీ కోకన్వీనర్ మానేశ్వర్‌చారి, స్పోర్ట్స్ కోకన్వీనర్ రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్, హనుమాన్, ప్రత్యూష, విజయ్, వెంకటేష్ ఉన్నారు.

పరిహారం అందించి పునరావాసం కల్పించాలి



నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ కృష్ణారెడ్డి

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించి పునరావాసం కల్పించాలని బుధవారం నర్సిరెడ్డిగూడెం గ్రామస్తులు రిజర్వాయర్ వద్ద పనులను అడ్డుకున్నారు. గత ప్రభుత్వం తమకు సరైన నష్టపరిహారం అందించకుండా భూములు తీసుకున్నప్పటికీ తమ వల్ల అనేక మందికి మేలు జరుగుతుందని భావించి భూములను ఇచ్చామని, ఇప్పటికైనా ప్రభుత్వ ం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశా రు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ మునగాల కృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థ లానికి చేరుకొని ఆందోళన విరమింపజేశారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థికసాయం



బాధితుడి కుటుంబంతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం : మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన నిమ్మనగోటి సతీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై హైదరాబాద్‌లోని పవన్‌సాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం బాధితుడిని పరామర్శించారు. సతీష్ ఆరోగ్య పరిస్థితి, అతడికి అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి యజమాని, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు ఆలేటి శ్రీనువాస్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు.

డ్రెయినేజీ పనులు పూర్తయ్యేనా?

- పనులు ప్రారంభించి రెండేళ్లైనా పూర్తికాని నిర్మాణాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు, దుకాణదారులు



రోడ్డు విస్తరణలో భాగంగా డ్రెయినేజీని తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్

నకిరేకల్ : పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణకు గత ప్రభుత్వ హయంలో రూ.26కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టాల్సిఉంది. దీంతో 2022 నవంబర్ 25న సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. కాని పనులు ప్రారంభించి రెండేళ్లు కావోస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో ప్రజలు, వాహనదారులు, రోడ్డు వెంట ఉన్న దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుంది.

తవ్వారు..నిర్మాణం మరిచారు..

పట్టణ పరిధిలోని పద్మనగర్ జంక్షన్ నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు రెండు వైపులా డ్రెయినేజీలు, మధ్యలో డివైడర్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులు 80శాతం వరకు పూర్తి చేశారు. కాని పట్టణంలోని శ్రీకనకదుర్గ దేవాలయం సమీపంలో రోడ్డు వెంట డ్రెయినేజీ నిర్మాణం కోసం దుకాణాల ఎదుట 20నెలల కింద పెద్దగుంత తవ్వి పనులు చేపట్టకుండా వదిలేశారు. దీంతో పలు దుకాణాల యజమానులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుకాణాల్లోకి వెళ్లేందుకు తడకలు ఏర్పాటు చేసుకుని వెళ్లాల్సివస్తుందని వ్యాపారులు వాపోతున్నారు. మరో వైపు తవ్వి వదిలేసిన డ్రెయినేజీ నుంచి వచ్చే దర్వాసనతో అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు.

దుర్వాసనతో షాపులో ఉండలేకపోతున్నాం



మెయిన్‌రోడ్డులోని మా దుకాణం ఎదుట 20నెలల కిందట డ్రెయినేజీని ఓపెన్ చేశారు. డ్రెయినేజీ తవ్వి వదిలేయడంతో దుకాణంలోకి ఎవరూ రావడం లేదు. మా వ్యాపారాలు కూడా పూర్తిగా తగ్గాయి. మరో వైపు పాములు, దుర్వాసనతో దుకాణంలో ఉండలేకపోతున్నాం. అధికారులు వెంటనే డ్రెయినేజీ పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలి.

- ఊట్కూరి శివరాజు, ఫార్మసీ వ్యాపారి, నకిరేకల్

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది



మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ : క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి అన్నారు. మిషన్ పరివర్తన్ యువతేజంలో భాగంగా పోలీస్‌స్టేషన్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలో ఎంపికైన క్రీడాకారులకు పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో బుధవారం సబ్ డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలను అలవాటుగా చేసుకుంటే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కోవచ్చన్నారు. యువత చెడువ్యసనాల బారిన పడుతున్నారని, చిన్న కారణాలకే ఆత్మహత్యల దాకా వెళ్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ రాజు, ఉమెన్ పోలీస్‌స్టేషన్ సీఐ కరుణాకర్, టూటౌన్ ఎస్‌ఐ నాగరాజు, వన్‌టౌన్ ఎస్‌ఐలు శంకర్, సందీప్‌రెడ్డి, కనగల్ ఎస్‌ఐ విష్ణు, సిబ్బంది గిరిబాబు, బాలరాజు, సత్యనారాయణ, శంభుప్రసాద్, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్‌కు డార్విన్ చేసిన సేవలు ఎనలేనివి



సమావేశంలో మాట్లాడుతున్న బెల్లి యాదయ్య

నకిరేకల్ : సైన్స్‌కు డార్విన్ చేసిన సేవలు ఎనలేనివని, ఆయన సిద్ధాంతాలను, రచనలను అధ్యయనం చేస్తూ సైన్స్ అభివృద్ధికి తమవంతు కృషిచేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బెల్లి యాదయ్య కోరారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డార్విన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రపంచాన్ని సైన్స్ వైపుకు మళ్లించిన మహనీయుడు డార్విన్ అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసాచారి, సతీష్, హరిత, మధుసూధన్‌రెడ్డి, శ్రీనివాస్, ఉపేందర్, శివశంకర్, నర్సింహచారి, సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు, బేడ బుడిగ జంగాల ప్రతినిధులు

చిట్యాల : బేడ బుడిగ జంగాలను ఎస్సీ వర్గీకరణలో 'ఏ'గ్రూపులో చేర్చినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో బేడ బుడిగ జంగాల అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు బేడ బుడిగ జంగాల ప్రతినిధులు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, రెముడాల లింగస్వామి, ఏర్పుల పరమేష్, కోసనం అశోక్, బోడ శ్రీను, ఇబ్రహీం, బేడ బుడిగ జంగాల నాయకులు సల్లా రాజు, క్లోం నర్సింహ, శిరిషాల లింగస్వామి, క్లోం వెంకటేశం, క్లోంకృష్ణ, అశోక్, రామచంద్రం, యాదయ్య, రవి, పరుశు రాములు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఆనంద్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశ్వక్సేన పూజ, హోమం, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

16న లడ్డూ, కొబ్బరికాయల విక్రయాలకు వేలం

శాలిగౌరారం : మండలంలోని భైరవునిబండ గ్రామంలో గల శ్రీగంగాభవాని సమేత ఉమామహేశ్వర దేవాలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 25నుంచి మార్చి 1వరకు నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయం వద్ద లడ్డూ, కొబ్బరికాయలు అమ్ముకునేందుకు ఈ నెల 16న గ్రామంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దండ యాదగిరిరెడ్డి బుధవారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఉదయం 9గంటలకు గ్రామంలోని బస్టాప్ సెంటర్‌కు రావాలని కోరారు.

నేడు బోనాలు

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శ్రీసురమాంబ కంఠమహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి బోనాలు సమర్పించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

కనగల్ : మండలంలోని పగిడిమర్రి గ్రామంలో గల వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీసీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. గురువారం వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోలి జగాల్‌రెడ్డి, గోలి నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

చండూరు : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రైవేట్ భవనంలోకి మార్చేందుకు తహసీల్దారు దశరథ, వైద్యాధికారి రాజు బుధవారం అద్దె భవనాన్ని సందర్శించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. భవనం శిథిలావస్థకు చేరడాన్ని ఆమె గమనించి వెంటనే ఆసుపత్రిని ప్రైవేట్ భవనంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు.

'లిటిల్ సోల్జర్స్' ఆధ్వర్యంలో పాటల పోటీలు

నకిరేకల్ : మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలో లిటిల్‌సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి పాటల పోటీలను వాట్సాప్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్ బుధవారం తెలిపారు. ఈ పోటీల్లో దైవ భక్తి, దేశ భక్తి గీతాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. ఈ నెల 25లోపు మంచి పాటను పాడి ఆ వీడియోను 97057 17176కు వాట్సాప్ చేయాలన్నారు.

లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

మర్రిగూడ : మండలంలోని సరంపేటలో గల శ్రీస్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కట్నకానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మారెపల్లి నరసింహాచార్యులు, ఆలయ అర్చకులు మారేపల్లి వెంకటాచార్యులు, ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

51పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

మర్రిగూడ : త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మండలంలో 51పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ జి.చినమునయ్య బుధవారం తెలిపారు. మండలంలో 10ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానాలు, 30,847మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

పునఃప్రారంభమైన భూ రిజిస్ట్రేషన్లు

మర్రిగూడ : మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కారణాలతో గత శుక్రవారం నుంచి నిలిచిన రిజిస్ట్రేషన్లు సోమవారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనంతో మంగళవారం జిల్లా అధికారులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీటీ చంద్రశేఖర్‌కు లాగిన్ ఇచ్చారు. దీంతో గత ఐదు రోజుల నుంచి స్లాట్ బుక్ చేసుకున్న వారికి బుధవారం నుంచి రిజిస్ట్రేషన్లు పునఃప్రారంభమయ్యాయి. రిజిస్ట్రేషన్ల నిరంతరంగా కొనసాగుతుందని డీటీ చంద్రశేఖర్ తెలిపారు.

కేతపల్లి కంటి వైద్యశిబిరం

నాంపల్లి : మండలంలోని కేతపల్లిలో స్వేరో విద్యార్థి సంఘం నాయకుడు ఆకులపల్లి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సైదులు, వైద్యులు చారి, సురేష్, నవీన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాజిరెడ్డి మృతి బాధాకరం



రాజిరెడ్డి పాడెమోస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి

తిప్పర్తి : మండలంలోని మామిడాల గ్రామ మాజీ సర్పంచ్ కందిమళ్ల రాజిరెడ్డి మృతి బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాజిరెడ్డి ఈ నెల 10న అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం యాపలగూడం గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, పాశం సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి లింగారావు, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, ఉట్కూరి సందీప్‌రెడ్డి, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు ఉన్నారు.

విలువల బడి ప్రారంభం



బడిని ప్రారంభిస్తున్న కవితారెడ్డి

కనగల్ : మండల పరిధిలోని జి.యడవల్లి గ్రామంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువల బడి సెంటర్‌ను ఆ ఫౌండేషన్ తెలంగాణ ఇన్‌చార్జ్ కవితారెడ్డి బుధవారం స్థానిక గ్రంథాలయంలో ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల అనంతరం వలంటీర్ సమక్షంలో నిర్వహించే విలువల బడికి వచ్చి వారి నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. విలువల బడికి వచ్చే విద్యార్థులకు ప్రతిరోజూ సంస్థ ద్వారా పౌష్టికాహారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం రూసీ, విలువల బడి వలంటీర్ ఇన్‌చార్జ్ మర్రి కవిత, యడవల్లి యూత్ మాజీ అధ్యక్షుడు పర్సనబోయిన స్వామి, ఈశ్వర్ భిక్షం, కర్నాటి సత్యగౌడ్, ప్రధాన కార్యదర్శి భోగ రాజు స్వామి, కట్ట హరిబాబు, కాడింగు నాగార్జున, బండమీది చందు, సురేష్, యడవల్లి యూత్ ఫౌండర్ కోర్వి శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలని 18న ధర్నా

నల్లగొండ టౌన్ : రెండో విడత మంజూరైన దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 18న నల్లగొండలో జరిగే ర్యాలీలో లబ్ధిదారులు పాల్గొనాలని దళిత సంఘం నాయకుడు బొర్ర సుధాకర్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో దళిత నాయకులు కందుల లక్ష్మయ్య, శంకర్ పాల్గొన్నారు.

గురు రవిదాస్‌కు నివాళులు



రవిదాస్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల : పట్టణంలో సమగర మోచి కుల సంఘం అధ్యక్షుడు మాస జగన్ ఆధ్వర్యంలో బుధవారం సంతు శిరోమణి గురు రవిదాస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గురు రవిదాస్ చిత్రపటానికి ఆ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మాస రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి దుర్గేష్, ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రగిరి రవికుమార్, ప్రధాన కార్యదర్శి దొంతుల నవీన్ కుమార్, కోశాధికారి చంద్రగిరి శివమధన్, మాస సత్యనారాయణ, శంకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో (కేవీపీఎస్) రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం పట్టణంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వంగూరు వెంకన్న, జమదగ్ని, యల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి 10జీపీఏ సాధించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

కనగల్ : విద్యార్థులు కష్టపడి చదివి పదోతరగతిలో 10జీపీఏ సాధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. సెల్ఫీ దిగి విద్యార్థినులను ఉత్సాహ పరిచారు. అనంతరం ఆమె మాట్లాడారు. పదోతరగతిలో 10 జీపీఏ సాధించిన వారిని విజయవాడ, చెన్నై లాంటి పట్టణాలకు విమానంలో తీసుకువెళ్తానని ఆమె రాత పూర్వకంగా రాసి ఇచ్చి ప్రోత్సహించారు. భవిష్యత్తులో మంచి కళాశాలలో ర్యాంకులు రావాలంటే ఎన్‌సీఈఆర్టీ పుస్తకాలు చదవాలని ఆమె సూచించారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రగతి విద్యార్థుల ప్రతిభ



కార్తీక్



శివ



సమీర

నల్లగొండ : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నల్లగొండకు చెందిన ప్రగతి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన టి.కార్తీక్ 9.88, కె.సమీరా 92.18, ఎం.శివ 92.01, కె.హాసిని 91.79, బి.భవాని 91.57, కె.యశ్వంత్ 91.32, డి.చరణ్ 91.12 పర్సంటేల్ సాధించినట్లు కళాశాల యాజమాన్యం బుధవారం తెలిపింది. మ్యాథ్స్‌లో టి.కార్తీక్ 99.52, నజీరుద్దీన్ 97.01, సదాఫ్ 97.38, సైమానురీస్ 96.78, కె.యశ్వంత్ 96.32, బి.శిరీష 96.02 , తేజస్విని 95.97, చరణ్ 95.66, తరుణ్‌కుమార్ 95.60, ఎస్.ప్రణయ్‌కుమార్ 94.88, ఎం.శివ 94.05, కె.హాసిని 94.05, లహరి 93.15, భవాని 92.92, సమీరా 92.21, స్టాలిన్ 92.21, యశ్వంత్ 91.27,మేఘన 90.70, నితిన్‌సాయి 90.54, శ్రీను 90.44 పర్సంటేల్ సాధించారు. ఫిజిక్స్‌లో కార్తిక్ 93.93, హాసిని 93.03, శివ 91.23 పర్సంటైల్ సాధించారు. కెమిస్ట్రీలో నితిన్ 95.20, సమీరా 95.20, చరణ్ 94.26, యశ్వంత్ 91.84, శిరీష 91.18 పర్సంటైల్ సాధించారు. 80 పర్సంటైల్‌కు పైగా 41మంది విద్యార్థులు ప్రతిభ చూపి బెస్టు కళాశాలగా నిరూపించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను, సహకరించిన తల్లిదండ్రులను, అధ్యాపకులను చైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్ నరేంద్రబాబు, ఎన్.శశిధర్ రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్‌రెడ్డి బుధవారం అభినందించారు.

1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ : పట్టణంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటయ్య స్థానిక యూనియన్ భవన్‌లో యూనియన్ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు టి.శ్రీనివాస్, పి.రాంబాబు, డి.కోటి, కత్తుల సీనయ్య, పీవీ నాయక్, పర్వేజ్, భీమార్జున్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలో ఎలక్ట్రిసిటి 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఆ యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో యూనియన్ చిట్యాల సెక్షన్ నాయకుడు శంకరయ్య, సబ్ డివిజన్ నాయకుడు సిలివేరు లింగయ్య, యూనియన్ ప్రతినిధులు అఫ్జల్, యూసఫ్, శ్రీను, వెంకటేష్, వెంకన్న, జాని, లింగస్వామి, భిక్షం, నరేష్, సుమలత పాల్గొన్నారు.



చిట్యాల : యూనియన్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

చండూరు : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం 1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు ఎండీ.షజ్జుపాష యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ కోశాధికారి ఎండీ.షరీఫ్‌పాష, ఎల్లేషం, ముత్యంరెడ్డి, చంద్రమౌళి, వెంకన్న, గోవర్ధన్, సురేష్‌రెడ్డి, సైదులు, హరిలాల్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

లోఓల్టేజీ సమస్యతో ఎండుతున్న వరిపొలాలు



ఎండిన వరిపొలం

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలంలోని అంతంపేట గ్రామంలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుండడంతో పంటలు ఎండుతున్నాయని రైతులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి అదనపు ట్రాన్స్‌ఫార్మను ఏర్పాటు చేయాలని ఏడాది నుంచి అధికారులను వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. లోఓల్టేజీ సమస్యతో ఫీడర్‌వైజ్‌గా (వంతుల వారీగా) మోటార్లను ఆన్ చేసుకొని పొలాలకు నీరు అందిస్తున్నారు. గ్రామంలో 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కింద సుమారుగా 30కు పైగా మోటార్లు ఉన్నాయని, లో ఓల్టేజీతో మోటార్లు నడవకపోగా, కాలి పోతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు అదనపు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై మండల ఏఈ వివరణకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి



మాట్లాడుతున్న వంగూరి రాములు

నల్లగొండ టౌన్ : భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని సీఐటీయూ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో కంచి కేశవులు అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు అద్దంకి నరసింహ, ఎస్‌కె బషీర్, పోలే సత్యనారాయణ, బి.దయానంద్, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్, ఎస్.సైదాచారి, కత్తుల శంకర్, బి.వెంకటయ్య, యాదయ్య, వెంకట్ రాములు, చిరంజీవి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలి



మాట్లాడుతున్న అఖిలపక్ష నాయకుడు

నార్కట్‌పల్లి : పట్టణంలో నిలిచిన రోడ్డు విస్తరణ పనులను వెంటనే పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అఖిలపక్ష నాయకుడు చిరుమర్తి యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిలపక్ష నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలు, దుకాణదారులు దుమ్ము, ధూళితో అనారోగ్యం బారిన పడుతున్నారని అన్నారు. నల్లగొండ చౌరస్తాలో రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చింతపల్లి బయన్న, వెంపటి శ్రీనివాస్, మేడబోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య, కొరివి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, గూడురు అంజిరెడ్డి, మునుకుంట్ల గణేష్, నడింపల్లి శ్రవణ్, పుల్లెంల వెంకట్, రామలింగం ఉన్నారు.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో 'వైట్ డే'

చిట్యాల : పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో బుధవారం వైట్ డే (తెలుపు దినోత్సవం)ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తెల్లటి దుస్తులను ధరించి పాఠశాలకు వచ్చారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్ మాట్లాడారు. తెలుపు రంగు శాంతికి చిహ్నమని, శాంతిని కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది పద్మ, షేక్ షమీం, ఎం.ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి,మాధవి, జుబేదా, మౌనిక, ప్రసన్న, కీర్తి, కన్నయ్య, స్వప్న, శ్రీనివాస్ ఉన్నారు.



తెల్లటి దుస్తులతో పాల్గొన్న చిన్నారులు